


## ఇద్దరు జవాన్ల వీరమరణం

ఎల్వోసీ వెంబడి పాక్ కాల్పులు

బీఎస్ఎఫ్ అధికారి ఇంతియాజ్ అలీ, సుబేదార్ పవన్‌కుమార్ మృతి

ఐదుగురు పౌరుల దుర్మరణం

› 4

పవన్ కుమార్

ఇంతియాజ్ ఇలీ


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

కరీంనగర్
KARIMNAGAR

ఆదివారం
SUNDAY
11.5.2025

ఆదివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-39. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి రాత్రి 8-03 వరకు. నక్షత్రం: స్వాతి పూర్తి. వర్జ్యం: ఉదయం 9-32 నుంచి ఉదయం 11-20 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-02 నుంచి సాయంత్రం 6-38 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 5-47 వరకు. అమృతకాలం: రాత్రి 8-22 నుంచి రాత్రి 10-10 వరకు. కృత్తిక కార్తె పగలు 1-17 గంటలకు.

పేజీలు: 12 + 32 పేజీల ఆదివారం అనుబంధం
Pages: 12+ 32 Pages SUNDAY Supplement

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 316
వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline








## లంచం 70 లక్షలు!

### సీబీఐకి చిక్కిన ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్

షాపూర్జీ పల్లోంజీ కేసులో డబ్బులు డిమాండ్ చేసిన ఐఆర్ఎస్ అధికారి అరెస్ట్

జీవన్‌లాల్‌తో పాటు మరో 14 మందిపై కేసు నమోదు

హైదరాబాద్, ఖమ్మం సహా 18 చోట్ల సీబీఐ తనిఖీలు

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| | | |
|---|---|---|
| 12 గుడ్ల రిటైల్ ధర ₹72 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 125 | డ్రస్డ్ స్కిన్‌తో కిలో 213 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో 147 | స్కిన్‌లెస్ కిలో 243 |

Conditions Apply


# కాల్పుల విరమణ

భారత్, పాక్ మధ్య కుదిరిన ఒప్పందం

మధ్యవర్తిత్వం వహించినట్టు ట్రంప్ ప్రకటన

భారత డీజీఎంవోకు పాక్ డీజీఎంవో ఫోన్

సీజ్ ఫైర్‌కు ప్రతిపాదన.. సమ్మతించిన భారత్

శనివారం సాయంత్రం 5 నుంచి అమల్లోకి

రేపు మధ్యాహ్నం డీజీఎంవో స్థాయిలో చర్చలు

'సింధూ' ఒప్పందం నిలిపివేత, ఆంక్షలు యథాతథం

పాక్ ఉల్లంఘిస్తే తీవ్రంగా స్పందిస్తాం: భారత్

ఇకపై ప్రతి ఉగ్రచర్య యుద్ధమే: కేంద్రం

భారత్- పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలతో కొనసాగుతున్న యుద్ధ వాతావరణంలో కీలక పరిణామం చోటుచేసుకున్నది. కాల్పుల విరమణకు పాక్ ప్రతిపాదించగా.. భారత్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచే కాల్పుల విరమణ అమల్లోకి రాగా, సోమవారం తదుపరి చర్చలు జరగనున్నాయి. చర్చలకు మధ్యవర్తిత్వం వహించినట్టు అమెరికా ప్రకటించింది. › 2



కాల్పుల విరమణ, సైనిక చర్య నిలిపివేతపై భారత్, పాక్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఉగ్రవాదం అన్ని రూపాలపై, భావాలపై భారత్ రాజీలేని పోరాటం కొనసాగించింది. ఇకపైనా కొనసాగుతుంది.

నేను, వాన్స్ గత 48 గంటలుగా భారత్, పాకిస్థాన్ ప్రధానమంత్రులు, విదేశాంగ శాఖ మంత్రులు, జాతీయ భద్రతా సలహాదారులు, ఆర్మీ ఉన్నతాధికారులతో తీరిక లేకుండా చర్చలు జరిపాం. ఫలితంగా ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## పాక్ ఉల్లంఘన

కొద్ది గంటల్లోనే సరిహద్దు వెంబడి కాల్పులు

శ్రీనగర్, రాజస్థాన్ పట్టణాలపై డ్రోన్ల ప్రయోగం

సమర్థంగా తిప్పికొట్టిన భారత బలగాలు › 2

**ఒప్పందాన్ని పాక్ అర్థం చేసుకోవాలి**

భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామన్న మిస్రీ

**విరమణ ఒప్పందం ఏమైనట్టు?: సీఎం ఒమర్**



కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత భారత గగనతలంలో కనిపించిన పాక్ డ్రోన్లు

## మోదీ సర్కారు అంగీకారంపై

# దేశం విస్మయం

దేశ రక్షణకు దుర్భేద్య దుర్గంలా త్రివిధ దళాలు

పాక్‌పై మన సైన్యం అద్భుత విజయాలు సాధిస్తున్న తరుణంలో మోదీ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం

ఒక్కసారే అవాక్కై, విస్తుపోయిన భారత ప్రజానీకం

సోషల్ మీడియాలో రచ్చ.. టీవీల్లో చర్చోపచర్చ


సమర్థించుకోలేక బీజేపీ వాట్సాప్ వర్సిటీ తంటాలు

ఇందిరాగాంధీ, శాస్త్రి ఉండి ఉంటేనా..!: కాంగ్రెస్

కేంద్రం తక్షణమే అఖిలపక్ష భేటీ నిర్వహించాలి

పార్లమెంటులో వివరణ ఇవ్వాలి: జైరాం రమేశ్

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): శనివారం సాయంత్రం 5 గంటల సమయం.. పాకిస్థాన్‌తో యుద్ధంలో ఏం జరుగుతున్నదని దేశం యావత్తు టీవీలకు అతుక్కుపోయి చూస్తున్నది. ఇంతలో అకస్మాత్తుగా టీవీ స్క్రీన్లపై ఒక బ్రేకింగ్ న్యూస్ ప్రత్యక్షమైంది. దాని సారాంశం ఏమిటంటే.. 'భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఆ రెండు దేశాలతో మేం సుదీర్ఘ చర్చలు జరిపాం. కాల్పులు విరమించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో అందరూ ఒక్కసారిగా కండ్లు నులుముకొని చూశారు. ఇది కలా.. నిజమా? అని ఆశ్చర్యపోయారు. భారత సైన్యం అప్రతిహత విజయాలు సాధిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించడం ఏమిటని విస్తుపోయారు. అనేక చానళ్లు మార్చారు. కానీ ఏ చానల్ మార్చి చూసినా ఇదే వార్త! ఒకే బ్రేకింగ్! బీజేపీకి పెద్ద మద్దతుదారుగా ఉన్న ఓ జాతీయ చానల్ యాంకర్ అయితే.. అదెట్లా సాధ్యమని హూంకరించారు. కాల్పుల విరమణ ప్రకటించడానికి ట్రంప్ ఎవరంటూ తనదైన శైలిలో గొంతు చించుకొని అరిచారు. ఇదిట్లా కొనసాగు


As Telangana's Top Private University, we are dedicated shaping the future generations with a dynamic and practical approach to education. In a welcoming environment, our university delivers an exceptional student experience with a focus on engaging academics, vibrant campus life and 'learning beyond the classroom'.

Engineering | Pharmacy | Agricultural Sciences | Management | Medical Sciences | Nursing

Introducing Anurag University International College in collaboration with Arizona State University (USA).

ANURAG UNIVERSITY INTERNATIONAL COLLEGE | ASU Arizona State University

25 Years of Excellence | 100+ Acres Campus | 97% Placements | 200+ Recruiters | 60+ Tech & Cultural Clubs | All Eligible B.Tech & B.Pharm Courses are Accredited

Building Careers with World-class Education

10,000+ Offers Since 2021
1,500+ Offers in 2025 (As of April)

Highest Salary Package 38 LPA amazon
Average Salary Package 6.5 LPA

New EAPCET Code: ANUG

Admissions Open

Top Recruiters: pwc, amazon, JPMorgan Chase & Co., Microsoft, cisco, servicenow, darwinbox, AT&T and over 150 others

100+ offers in 2025: LTIMindtree, Tech Mahindra, cognizant, accenture

Ranked Consistently by NIRF Since the Last 5 Years

nirf 2024: 151-200 Rank Band in Engineering | 151-200 Rank in Universities | 71 Rank in Pharmacy

Venkatapur (V), Ghatkesar (M), Medchal (Dist.), Hyderabad – 500088, Telangana, India. | www.anurag.edu.in | 81 81 057 057

Telangana's Top Engineering Institute